నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

ఆదివారం 19 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 19, 2023 | PEDDAPALLI | పేజీలు : 12 PAGES



నినదిస్తున్న ఎమ్మెల్సీ కవిత, జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్, చిత్రంలో ఎమ్మెల్సీ రమణ

# బీఆర్ఎస్ గెలిస్తే బతుకులు బాగుంటయ్

- వలసల నుంచి పనులు ఇచ్చే స్థాయికి చేరాం
- రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- తెచ్చుకున్న రాష్ట్రాన్ని తెర్లు చేసుకోవద్దు.. ఆలోచించి ఓటేయండి
- ప్రజల ఆశీర్వాదంతో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ రికార్డు ఖాయం
- జగిత్యాల అభ్యర్థి సంజయ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి
- మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతం.. అల్లీపూర్‌ను మండలంగా చేస్తం
- కారు గుర్తుపై ఓట్లు గుద్దితే ఈవీఎం మిషన్లే దద్దరిల్లాలి
- జగిత్యాల నియోజకవర్గం రోడ్డుషో లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

..10లో

# 10 హెచ్‌పీ మోటర్లపై రచ్చ

..6లో

## కాంగ్రెస్ పూటకోమాట.. రైతులను ఆగం చేసే కుట్ర

- పెద్ద మోటర్లకు మారితే ఒక్కో రైతుపై లక్ష దాకా ఆర్థిక భారం
- భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదం
- రేవంత్ వ్యాఖ్యలపై మండిపడుతున్న రైతులోకం
- ఎవుసానికి 10 హెచ్‌పీ వాడుతరా..? అంటూ సూటి ప్రశ్న
- కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం
- మళ్లీ మాటమార్చి 24గంటలు అనడంపై విమర్శలు
- ఆ పార్టీ నాయకులను నమ్మితే నిండా మునగడం ఖాయమని హెచ్చరిక
- ప్రస్తుతమున్న విద్యుత్ సామర్థ్యం సరిపోదంటున్న అధికారులు



అన్నదాతలను ఆగం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు పన్నుతున్నదా? 24 గంటల కరెంట్‌పై మాయమాటలు చెబుతున్నదా..? పూటకోమాటతో పుట్టిముంచే కుట్రలు చేస్తున్నదా..? అంటే రైతులోకం అవుననే తేల్చి చెబుతున్నది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న తీరే అందుకు నిదర్శనమని ఆగ్రహిస్తున్నది. ఓసారి రైతులకు మూడు గంటల కరంటే చాలని, మరోసారి 10 హెచ్‌పీ మోటర్లు బిగించుకుంటే సరిపోతుందని, ఇప్పుడు మ్యానిఫెస్టోలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తామంటూ డ్రామాలు ఆడుతున్నదని మండిపడుతున్నది. వ్యవసాయంపై కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, అన్నదాతలను అప్పులపాల్జేసేలా వ్యవహరిస్తున్నారంటూ భగ్గుమంటున్నది. అసలు రేవంత్ చెప్పినట్టు.. ఎవుసానికి ఎవరైనా పెద్ద మోటర్లు వాడుతరా..? వాడితే బోర్లుంటయా..? భూమిలో నీళ్లుంటయా..? ఊటలొస్తయా..? అని ప్రశ్నిస్తున్నది. 10 హెచ్‌పీ పెట్టాల్సి వస్తే ప్రతి రైతుపైనా లక్ష రూపాయల వరకు భారం పడుతుందని, ఉమ్మడి జిల్లాలో 4.18 లక్షల మంది కర్శకుల బతుకులు ఆగమవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నది. ఆ పార్టీ నేతలు అజ్ఞానంలో ఉన్నారని, తాము చేసిన తప్పులను సరిదిద్దుకొనేందుకు అడ్డదిడ్డమైన సలహాలు ఇస్తున్నారని ఎద్దేవా చేస్తున్నది. వాళ్లను నమ్మితే నిండా మునగడం ఖాయమని హెచ్చరిస్తున్నది.

**- కరీంనగర్, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

### రేవంత్‌రెడ్డికి ఎవుసం తెల్వదు..

నా పేరు మెంగాని తిరుపతి. మాది ముత్తారం మండలం హరిపురం. నాకున్న 4 ఎకరాల భూమిలో పత్తి, పసుపు పంట వేసిన. కాంగ్రెస్ ఉన్నప్పుడు కరెంట్ ఎప్పుడు వస్తదో ఎప్పుడు పోతదో తెలువకపోయేది. తెల్లందాక చేన్ల చుట్టూ తిరుగాల్సి వచ్చేది. ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లు కాలిపోతే పంట సగంలోని ఎండిపోయేది. కానీ తెలంగాణ అచ్చినంక సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇత్తున్నడు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 6 గంటల వరకు చేన్లకు నీళ్లు పెట్టుకుంటున్నం. ఇప్పుడు మోటర్లు కాలుడులేదు.. ట్రాన్స్‌ఫార్మర్లు పేలుడు లేదు. పసుపు, మిర్చి పంటలు సాగు చేస్తే ఎకరానికి డ్రిప్ సిస్టం ద్వారా నీటిని సరఫరా చేస్తే దాదాపు 2 గంటలు పడుతుంది. మరీ ఐదు నుంచి ఆరు ఎకరాలు సాగు చేస్తే రైతుకు ఎన్ని గంటల కరెంట్ అవసరం ఉంటుంది. కానీ రేవంత్‌రెడ్డి ఎవుసానికి 3 గంటల కరెంట్ సాలు అని చెప్పడం చూస్తే నవ్వొస్తుంది. ఆయనకు ఎవుసం గురించి తెలియదని ఆయన మాటల్లోనే అర్థమవుతున్నది.



**-మెంగాని తిరుపతి, రైతు (ముత్తారం మండలం హరిపురం), మంథని**

## నేడు మంథని, పెద్దపల్లిలో ఎమ్మెల్సీ కవిత పర్యటన

- పెద్దపల్లిలో రోడ్‌షో
- రామగిరి, కాటారంలో బహిరంగ సభలకు హాజరు
- అన్ని ఏర్పాట్లు చేసిన నాయకులు

.. 9లో



పెద్దపల్లి కమాన్: రాఘవాపూర్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, కార్యకర్తలు

# కారుకు ఓటేస్తేనే మరింత అభివృద్ధి

- గులాబీ జెండా..పేదలకు అండ
- ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్‌దే విజయం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- పెద్దపల్లి మండలంలో విస్తృత ప్రచారం

.. 9లో

# ఓటమి భయంతోనే దుష్ప్రచారం

- కుట్రలకు తెరలేపిన కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- 'ఖని'లోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం
- బీజేపీ నాయకుల చేరిక..గులాబీ కండువాలు కప్పి ఆహ్వానం

.. 12లో

బీజేపీ నేతకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కోరుకంటి చందర్



# కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మొద్దు

- అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఆదరించండి
- మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్
- మహాముత్తారం మండలంలో ముమ్మర ప్రచారం

.. 12లో



మహాముత్తారం: ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధు